**మే 18, 2017**

**ది కరాద్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై పై**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధించినది**

భారతీయ రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47 (A)(1)(b) మరియు సెక్షన్ 46(4) క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, ది కరాద్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై పై, వ్యక్తిగత గృహ రుణ పరిమితులు/ఇంటి మరమ్మత్తులకై రుణ పరిమితులు అతిక్రమించినందుకు, ఇంటి స్థలం/భూమి కొనుగోలు రుణాలు మళ్ళించినందుకు, ₹ 15.0 లక్షల (పదిహేను లక్షల రూపాయిలు) నగదు జరిమానా విధించినది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షో కాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వకంగా జవాబు ఇచ్చి, దానిపై మౌఖిక వినతులుకూడా చేసినది. ఈ విషయంలో నిజానిజాలు మరియు బ్యాంక్ సమర్పించిన జవాబు పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించవలసినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2016-2017/3106**